
రేకుల తండాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

## కారుకు ఓటేస్తే తెలంగాణకు వేసినట్లు..

**చెయ్యి, పువ్వుకు వేస్తే ఢిల్లీకి వేసినట్లు, ఎమ్మెల్యే శంకర్‌నాయక్**

కేసముద్రం, నవంబర్ 20: కారుగుర్తుకు ఓటేస్తే తెలంగాణకు వేసినట్లు.., చెయ్యి, పువ్వు గుర్తులకు వేస్తే ఢిల్లీకి వేసినట్లననే విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. కేసముద్రం మండలంలోని ధన్నసరి, సబ్‌స్టేషన్ తండా, కొత్తూరు, పెద్దమోరి తండా, కేసముద్రం స్టేషన్, సప్పిడిగుట్ట తండా, అమినాపురం గ్రామాల్లో సోమవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ.. 3 గంటల కరెంట్ చాలన్న కాంగ్రెస్‌కు ఓటేస్తారా.., 24 గంటలు కరెంట్ ఇచ్చే బీఆర్‌ఎస్‌కు వేస్తారా.. ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ అధికారంలోకి రాగానే రూ.400 గ్యాస్, ఎకరానికి రూ.16 వేలు, ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద బీమా, రూ.15 లక్షల ఆరోగ్య రక్ష, పేద మహిళలకు నెలకు రూ.3 వేలు, వృద్ధులకు రూ.5 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు ఆసరా పింఛన్లు అందిస్తాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ మర్రి రంగారావు, ఎంపీపీ ఓలం చంద్రమోహన్, జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచ్‌ల పోరం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ రావు, రాష్ట్ర నాయకులు నీలం దుర్గేశ్, సర్పంచ్‌లు శ్రీవాణీ, పురం రాజమణి, సింగిల్ విండో డైరెక్టర్స్ రవీందర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శిలు నజీర్‌అహ్మద్, కముటం శ్రీనివాస్, నాయకులు రావుల రవిచందర్‌రెడ్డి, రమేశ్, హరీశ్‌నాయక్, ఆగె వెంకన్న, ముత్యాల శివకుమార్, సోమన్న, సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**కావలెను**

★ మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పని చేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కలదు. సెల్: 7993700904, 9849610732, 9182915586.
NTW-315291

**CHANGE OF NAME**

★I, **NASEER AHMAD MD** (Old Name) **S/o. JALEEL AHMAD,** R/o. H.No. 19-11-288/1, Shanbhunipet, Khila Warangal- 506005, T.S., have Changed my name as **MOHAMMED NASEER AHMED, S/o. JALEEL AHMED** (New Name).
NTW-00

★I, **KANCHARLA KEERTHANA** (Old Name) **W/o. KARUNAKAR,** R/o. H.No. 3-4-653/2, New Rayapura, Hanamkonda Dist.- 506001, T.S., have Changed my name as **NANGUNURI RAJITHA, W/o. KARUNAKAR** (New Name).
NTW-00

**REAL ESTATE**

★ రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడి పెట్టడం ద్వారా ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. యాదగిరిగుట్టలో లగ్జరీ సూట్ ప్లాట్స్ కేవలం 26 లక్షలకే లాంచింగ్ ఆఫర్లో కలవు. సంప్ర|| సెల్: 9381128358
NTK-316683

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# మరిపెడకు జననేత

- డోర్నకల్ నియోజకవర్గ ప్రజాఆశీర్వాద సభకు హాజరుకానున్న సీఎం కేసీఆర్
- మరిపెడ బంగ్లాలోని విశాలమైన స్థలంలో భారీ బహిరంగసభ
- సుమారు లక్షమంది తరలివచ్చే అవకాశం
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సత్యవతి, ఎంపీ, జిల్లా అధ్యక్షురాలు కవిత, ఎమ్మెల్యే రెడ్యానాయక్


మరిపెడ శివారు తొర్రూరు రోడ్డులో సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభ కోసం ఏర్పాటు చేస్తున్న వేదిక

మహబూబాబాద్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ)/మరిపెడ : భారత రాష్ట్ర సమితి అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మరోమారు జిల్లాకు రానున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రజాఆశీర్వాద సభలు నిర్వహిస్తున్న సీఎం కేసీఆర్ మంగళవారం మరిపెడ బంగ్లాలో జరుగనున్న డోర్నకల్ నియోజకవర్గ ప్రజాఆశీర్వాద సభకు హాజరుకానున్నారు. మధ్యాహ్నం 3:30 గంటలకు సభ జరుగనుండగా, వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై గుడిపూడి నవీన్‌రావు గెస్ట్‌హౌస్ పక్కన ఉన్న విశాలమైన ఖాళీ స్థలంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. గత నెల 27న మహబూబాబాద్ నియోజకవర్గంలోని ప్రజాఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ హాజరయ్యారు. క్యాడర్‌లో ఉత్సాహం నింపారు. నేడు మరిపెడలో నిర్వహించే ప్రజాఆశీర్వాద సభకు బీఆర్‌ఎస్ నాయకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతిరాథోడ్, మహబూబాబాద్ ఎంపీ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, ఎమ్మెల్యే రెడ్యానాయక్, బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేశ్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు సోమవారం ఏర్పాట్లను పరిశీలించారు. డోర్నకల్ నియోజకవర్గంలోని దంతాలపల్లి, నర్సింహులపేట, మరిపెడ, చిన్నగూడూరు, కురవి, సీరోలు, డోర్నకల్ మండలాల నుంచి పెద్ద ఎత్తున జనం తరలివచ్చే అవకాశం ఉండడంతో అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్‌ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌కు సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభ మరింత ఊపునివ్వనుంది. ప్రతి మండలంలో సమావేశాలు నిర్వహించి జన సమీకరణ బాధ్యతను సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులకు అప్పగించారు. ప్రజాఆశీర్వాద సభకు సుమారు లక్షమంది తరలివచ్చే అవకాశం ఉన్నందున నాయకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే ప్రతిపక్ష పార్టీల కంటే అధికార అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్ ప్రచారంలో ఎంతో ముందున్నారు. తాజాగా మంగళవారం నిర్వహించే ప్రజాఆశీర్వాద సభతో ఈ జోష్ మరింత పెరగనుంది.

### పటిష్టబందోబస్తు

ప్రజాఆశ్వీరాద సభకు నియోజకర్గంలోని డోర్నకల్, మరిపెడ, చిన్నగూడూరు, సీరోల్, నర్సింహులపేట, కురవి, దంతాలపల్లి మండలాలకు చెందిన ప్రజలు, పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలిరానున్నందున పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వరంగల్-ఖమ్మం, సూర్యాపేట-మహబూబాబాద్ జాతీయ రహదారుల్లోని బైపాస్ రోడ్ల మీదుగా వాహనాలను తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. సభా వేదిక, ప్రాంగణం, కుర్చీలు, భారీ షామీయానాలతో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాకతో మరిపెడ పట్టణం గులాబీమయమైంది. సీఎం కేసీఆర్ పర్యటన సజావుగా సాగేలా తొర్రూరు డీఎస్పీ వెంకటేశ్వరబాబు నేతృత్వంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

### సీఎం సభకు భారీగా తరలిరండి

**బీఆర్‌ఎస్ అభ్యర్థి రెడ్యానాయక్**

మరిపెడ బంగ్లాలోని గుడిపూడి నవీన్‌రావు గెస్ట్ హౌస్ సమీపంలో జరుగునున్న ప్రజాఆశీర్వాద సభకు డోర్నకల్ నియోజకవర్గం నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలి. నియోజకవర్గంలోని ఏడు మండలాల నుంచి తరలివచ్చేలా అన్ని ఏర్పాట్లు చేశాం. సీఎం కేసీఆర్ ఎంతోముందు చూపుతో నిర్మించి ప్రాజెక్టులతో చివరి ఆయకట్టు వరకు గోదావరి జలాలు అందడంతో లక్షలాది ఎకరాల బీడుభూములు సాగులోకి వచ్చాయి. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ శుద్ధి చేసిన తాగు నీళ్లు అందడంతో ఆడబిడ్డల కష్టాలు తీరినయి. మరిపెడ పట్టణంలో రూ.36కోట్లతో వంద పడకల వైద్యశాల, ఆకేరువాగుపై చెక్‌డ్యాం కోసం రూ.50కోట్లు, రహదారుల కోసం రూ.100కోట్ల నిధులు సీఎం కేసీఆర్ మంజూరు చేశారు. మరిపెడ, డోర్నకల్ మున్సిపాలిటీలు స్థిరమైన ప్రగతిని సాధిస్తున్నాయి. గిరిజన తండాలు మొదలు, పల్లె, పట్టణాలను అభివృద్ధి చేసిన కేసీఆర్ పాలన మరో పదేళ్లు కొనసాగాలని తెలంగాణ సమాజం కోరుకుంటున్నది. ప్రజలకు అన్నీతానై వ్యవహరిస్తున్న అభివృద్ధి ప్రదాత సీఎం కేసార్ బహిరంగ సభకు పార్టీలకతీతంగా ప్రజలు తరలిరానున్నారు.

### సభను విజయవంతం చేయండి

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్‌రావు**

మరిపెడ బంగ్లాలో మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహించే ప్రజాఆశీర్వాద సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలి. హెలీప్యాడ్ పనులు, సభా వేదిక, సభ ముందు కూర్చొనే ప్రజల కోసం బారికేడ్లు, ఇతర పనులు పూర్తి చేశాం. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి, ప్రతి తండా నుంచి ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ప్రజాఆశీర్వాద సభను విజయవంతం చేయాలి.

# ప్రజాశీర్వాద సభలతో ప్రత్యర్థులకు ముచ్చెమటలు

- ఎన్నికల తర్వాత కాంగ్రెస్, బీజేపీ నాయకులు పల్లెల్లో కనిపించరు..
- కొట్లాది సాధించుకున్న రాష్ట్రాన్ని దోపిడీదారుల పాలు చేయొద్దు
- రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతిరాథోడ్


మరిపెడలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతిరాథోడ్

మరిపెడ, నవంబర్ 20 : ఉమ్మడి పాలకుల కుట్రలకు తెలంగాణలోని వనరులు నిలువు దోపిడీకి గురయ్యాయని రాష్ట్ర గిరిజన, స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. సోమవారం ఆమె మరిపెడ మున్సిపల్ కేంద్రంలో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రజాశ్వీరాద సభ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఉద్యమ నేత కేసీఆర్ 14ఏళ్ల పాటు అలుపెరగని పోరాటం చేసి చావు అంచుల దాకా వెళ్లి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించినట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతంలో నెలకొన్న దుస్థితిని, స్వరాష్ట్రంలో జరిగిన ప్రగతిని ప్రజలు గుర్తించాలన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణను దోపిడీదారుల పాలు చేయొద్దన్నారు. సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభలు జనసంద్రమవుతుండడంతో కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ముచ్చెమటలు పడుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుభిక్షమైన పాలన కొనసాగుతుందన్నారు. ప్రధాని మోదీ స్వరాష్ట్రమైన గుజరాత్‌లో 24గంటల కరెంటు, మిషన్ భగీరథ వంటి పథకాలు అమలు కావడం లేదన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా పింఛన్లు రూ.5016, దివ్యాంగులకు రూ.6016, రూ.400కే వంట గ్యాస్ సిలిండర్, రైతుబంధు రూ.16వేలు, రైతుబీమా రూ.5లక్షలు, సీఎం కేసీఆర్ బీమా రూ.5లక్షలు, రూ.10లక్షల దళితబంధు వంటి పథకాలతో పేదలకు ఎంతో మేలు జరుగుతున్నదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కునారిల్లిన సాగురంగానికి సీఎం కేసీఆర్ ప్రాజెక్టులు కట్టి జీవం పోసినట్లు తెలిపారు. 3 కోట్ల టన్నుల ధాన్యం దిగుమతి చేసే రాష్ట్రంగా తెలంగాణ ఎదగడం కేసీఆర్ సంకల్పబలానికి నిదర్శమన్నారు. సుదీర్ఘకాలం దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం వివక్షతకు గురవుతున్నా పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు ఒక్కచాన్స్ అంటూ ప్రజ ల ముందుకు వస్తున్నారని, అంతకుముందు 11సార్లు అధికారమిచ్చినా ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. రైతులకు ద్రోహం చేసిన కాంగ్రెస్‌కు ఓట్లు అడిగే హక్కులేదన్నారు. కాంగ్రెస్ 3 గంటల కరెంట్ విధానంతో రైతులకు కన్నీళ్లు మిగులుతాయన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉచిత కరెంట్‌కు మంగళంపలికి వ్యవసాయ మోటర్లుకు మీటర్లు బిగించే పనిలో ఉందన్నారు. రైతులకు అన్నీతానై వ్యవహరిస్తున్న సీఎం కేసీఆర్ పాలనలో వ్యవసాయ కూలీలు, గొల్ల కుర్మలు, చేనేత, రజక, గీత, నాయీ బ్రాహ్మణ తదితర కుల వృత్తిదారులకు పల్లెల్లో చేతినిండా పని దొరుకుతుందన్నారు. అనునిత్యం ప్రజలకు మధ్యే డోర్నకల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ప్రతి ఓటరుపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మహేందర్‌రెడ్డి, వెంకన్న, తేజావత్ రవీంద్రనాయక్, తాళ్లపల్లి శ్రీనివాస్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.